Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 84 | హైదరాబాద్ | 16 సోమవారం, డిసెంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

# 42 మందితో కొలువు దీరిన ఫడ్నవీస్ క్యాబినెట్..!

తెలంగాణవీణ

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథ్యంలోని ప్రభుత్వం 42మంది మంత్రులతో కొలువు దీరింది. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. బీజేపీ నుంచి కొత్తగా 19 మంది, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేన నుంచి 11 మంది, అజిత్ పవార్ ఆధ్వర్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ నెల ఐదో తేదీన సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే..బీజేపీ నుంచి చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ విఖే పాటిల్, చంద్రకాంత్ పాటిల్, గిరిష్ మహాజన్, గణేష్ నాయక్, మంగళ్ ప్రభాత్ లోధా, జయ్ కుమార్ రావల్, పంకజ్ ముండే, అతుల్ సేవ్, అశోక్ యూకే, ఆశిష్ షెలార్, శివేంద్ర రాజే భోసలే, జయకుమార్ గోరె, సంజయ్ సావాకరే, నితేష్ రాణే, ఆకాష్ ఫండ్కర్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. సహాయ మంత్రులుగా మాధురి మిసాల్, డాక్టర్ పంకజ్ భోయర్, మేఘనా బోర్డికర్ సాకోర్ ప్రమాణ స్వీకారం చేశారు.నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ- అజిత్ పవార్) నుంచి హసన్ ముశ్రీఫ్, ధనంజయ్ ముండే, దత్తాత్రేయ భార్నే, అదితి తాత్కారే, మాణిక్ రావ్ కొకాటే, నరహరి జీర్వాల్, మాకరాండ్ జాదవ్ పాటిల్, బాబా సాహెబ్ పాటిల్ క్యాబినెట్ మంత్రులుగా, ఇంద్రనిల్ నాయక్ సహాయ మంత్రిగా ప్రమాణం చేశారు.శివసేన (ఏక్ నాథ్ షిండే) పార్టీ నుంచి గులాబ్ రావ్ పాటిల్, దాదా భుసే, సంజయ్ రాథోడ్, ఉదయ్ సామంత్, శంభురాజె దేశాయ్, ప్రతాప్ సర్నాయక్, భారత్ గోగావాలే, ప్రకాశ్ అబిత్కార్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఆశీష్ జైస్వాల్, యోగేశ్ కదమ్ సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.





## రేవంత్ సర్కారు ఆదేశాలను ధిక్కరించి..


### ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు

### కవిత భూమిపూజ

తెలంగాణవీణ

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి వచ్చిన కవితకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని.. ధైర్యాన్ని నింపిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించారు.

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారు




తెలంగాణవీణ

పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు.చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉద్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారనన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు.గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత్త ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్ధిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

### క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించింది

# కేసీఆర్ ప్రభుత్వమే



### క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి కేటీఆర్

**జూబ్లీహిల్స్, డిసెంబర్14:** క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా, అధికారికంగా గుర్తించింది కేసీఆర్ సర్కారేనని%ా%డిసెంబర్ 26న బాక్సింగ్ డే సెలబ్రేషన్స్‌కు కూడా సెలవు ఇచ్చింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలతో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని చర్చిలకు రూ.3 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని చెప్పారు.శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్‌లోని ఎస్‌పీఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఉప్పల్ భగాయత్‌లో 2 ఎకరాల స్థలంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణం, 43 ఎకరాల్లో శ్మశానవాటికల కోసం స్థలాల కేటాయింపు తదితర అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.జూబ్లీహిల్స్ యూనైటెడ్ క్రిస్టియన్ ఫోరం ప్రతినిధులు బిషప్ విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో స్టీఫెన్ పాల్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు ఎక్కడున్నారో తెలియదంటున్న పోలీసులు

◆రివాల్వర్ అప్పగించాలంటూ మోహన్ బాబుకు ఇటీవల నోటీసులు

◆విచారణకు వచ్చినపుడే అప్పగిస్తానన్న మోహన్ బాబు!

◆ప్రస్తుతం ఆయన అందుబాటులో లేరంటున్న పోలీసులు


2లో

# బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ కోటి రూపాయలు ఇవ్వాలి

తెలంగాణవీణ

పుష్ప-2 ప్రీమియర్స్ వేళ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట

రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు

కిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలుడ్ని పరామర్శించిన మంద కృష్ణ


2లో

Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## బొమ్మ కాదు.. జలం, జీవం, జన బంధం

వరంగల్ జిల్లా పాలంపేటలోని రామప్ప ఆలయానికి పోయినోళ్లకు మద్దెల దరువేస్తున్న ఆటగత్తెలు.. తీరొక్క భంగిమలలో నృత్యం చేస్తున్న లాస్య శిల్ప సౌందర్యం దర్శనమిస్తుంది. పేరిణీ నాట్య మదనికలత్రిభంగి నర్తన విన్యాసాలు చేస్తాయి. ప్రతి శిల్పమూ ముక్కులు చెక్కిన వలె కనిపిస్తాయి. ఇది శతాబ్దాల నాటి సాంస్కృతిక, అస్తిత్వ విధ్వంసానికి ప్రతిరూపం. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ పంపిన మాలిక్ కాఫర్ అనే సేనాధిపతి కాకతీయ సాంస్కృతిక బలకరానికి భయపడి శిల్పాల ముక్కు మొఖం చెక్కించాడని చరిత్రకారుల ఉవాచ. పేరిణీ తాండవం పరమశివుని భైరవ రూపం, తిరుగుబాటుకు సంకేతం. సాంస్కృతిక ప్రతిమలే కదా జన సమూహాలకు ఉత్ప్రేరణలు. అందుకే పాలన తన అధీనంలోకి రాగానే మాలిక్ కాఫర్ సాంస్కృతిక విధ్వంసానికి పూనుకున్నడు. రాజ్యం పరాధీనమైన ప్రతిసారి పాలకులు మొదటగా చేసే అకృత్యం స్కాంస్కృతిక విధ్యంసమే.ఆంధ్ర మనస్తత్వ పాలకుల ఏలుబడిలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడదే జరుగుతున్నది. కేసీఆర్ ప్రశాసనం నాటి సాంస్కృతిక జ్ఞాపకాల మీద పాలకుల విధ్వంసం జరుగుతున్నది. తొలుత రాజముద్ర మీది కాకతీయ తోరణంపై కన్నుపడింది.. తర్వాత కాళేశ్వరం నీళ్ల తడి తప్పింది.. ఇప్పుడు తెలంగాణ తల్లి రూపమే మారింది. స్వరాష్ట్ర ఆకాంక్ష సిద్ధించిన వేళ సాంస్కృతిక ఔషర్యం, వారసత్వ సారస్వం, మట్టి మనుషుల కర్షణ శౌర్యం మేళవింపుతో రూపం పోసుకున్న అపురూప శిల్పం.. తెలంగా ణ తల్లి విగ్రహం.ఇప్పుడిక చారిత్రక, సాంస్కృతిక ఆనవాళ్లను తవ్వుకోవాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ అస్తిత్వం ఇప్పటిదేం కాదు. రాతియుగం నుంచే తెలంగాణ ఉనికి ఉన్నది. జన జీవనంలో బతుక మ్మ ఉన్నది. బౌద్ధ గ్రంథాలు త్రిపీటకాలను అనుసరించి షోడశ మహా జనపదాల కాలంలో దక్షిణాదిలోని ఏకైక జనపదం అస్సక (అస్మక) రాజ్యమే తెలంగాణ. పోధన్ (నేటి బోధన్) దీని రాజధాని. కాలక్రమంలో అస్సక రాజ్యం మగధ లో విలీనమైంది. ఆ తర్వాత నందరాజులు, ఆ పిదప మౌర్యులు అఖండ భరత ఖండాన్ని పాలించారు. అట్లా భరతమాత శిరస్సు మీద సహజ సిద్ధ కిరీటం పొదిగింది. ఆ వారసత్వ కిరీటమే తెలంగాణ తల్లికి సంక్రమించింది.కాలగమనంలో దక్షిణాదిలోని మగధ రాజ్యం అంతరించి కళ్యాణి చాళుక్య రాజ్యం అవతరించింది. దీన్ని తైలపుడు అనే రాజు పరిపాలించేవారు. తైలపుడు మరణించాక అతని కొడుకు సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్ఠించాడు. చోళ దేశపు యువరాజు రాజేంద్ర చోళుడు మన సత్యాస్రాయుని మీద యుద్ధం చేసి గెలిచారు. తన విజయానికి గుర్తుగా వేములవాడ రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి, అక్కడి బృహదమ్మ (పార్వతి) సమేత శివయ్యను వేరు చేస్తూ భారీ శివలింగాన్ని పెకిలించి తన తండ్రికి బహుమతిగా తీసుకువెళ్లా డు. బృహదమ్మ నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకు చాళుక్య రాజ్య ప్రజలు పూలను మేరు పర్వతంగా పేర్చి, బృహదమ్మ పక్కనపెట్టి తమ దుఃఖాన్ని, నిరసనను చోళులకు తెలియజేస్తూ బతుకమ్మ ఆడింద్రు. అట్లా బృహదమ్మ నామ రూపాంతరమే బతుకమ్మ.అరువై ఏండ్ల పరాయి పాలనలో ఉన్న తెలంగాణ.. తను కోల్పోయిన స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని తిరిగి పొందాలనుకున్నది. తన ప్రత్యేక భాషా సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవాలనుకున్నది. రాజ్యాధికారంతోనే వనరుల దోపిడిని అంతం చేయవచ్చని, సాం స్కృతిక వలసీకరణను నిలువరించవచ్చని, ప్రత్యేక భాషా సాంస్కృతిక అస్తిత్వాన్ని తిరిగి నిలబెట్టుకోవచ్చని భావించింది. ఈ క్రమంలోనే తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష చిగురించింది. జనకాంక్షకు ఊపిరులూదింది కేసీఆర్. ఆయన కొట్లాటకు తగ్గట్టు ప్రజ్ఞాపరులు తమ సృజనాత్మకతను వెలికితీసి, ఉద్యమం కోసం అద్భుతమైన ప్రతీకలను అందించారు. గోరటి వెంకన్న లాంటి సృజనకారులు పాటకు ప్రాణం పోస్తే.. రసమయి బాలకిషన్ గజ్జెకట్టి ధూంధాం ఆడిండు. వనపట్ల సుబ్బయ్య లాంటి కవులు కవితలకు రూపం ఇస్తే.. జూలూరు గౌరీశంకర్ లాంటి వాళ్లు పుస్తక ప్రదర్శన విప్లవాన్ని సమాజానికి పరిచయం చేశారు. ఇట్లా ఎవరికి వారు గా బుద్ధిజీవులు ఉద్యమంలో కేసీఆర్‌కు తోడు నిలిచింద్రు. కొట్లాట ఫలించి అరువై ఏండ్ల కల కండ్ల ముందు కదలాడింది.వజ్ర కిరీటాన్ని, బంగారు నగలను వలుచుకొని ఉత్తి జొన్న కంకి ని చేతుల పెట్టి నిలబెట్టిన మూస ప్రతిమ, భవిష్యత్తు తెలంగాణ దుస్థితికి అద్దం పట్టింది. కాంగ్రెస్ పాలకులు దిగిపోయే నాటికి.. వనరులన్నీ దోచుకోబడిన తెలంగాణ తల్లి తన బిడ్డలకు మొండిచెయ్యి చూపిస్తున్న పేదరాలి నిశానిలా నిలబడ్డట్టున్నది.పసిగుడ్డు తెలంగాణకు అడుగులు నేర్పటానికి ప్రజలు, పాలకులు ప్రేరణ పొందటానికి అమ్మ ఆదరణ కావాలనుకున్నరు. చిత్రకారులు తమ దివ్య దృష్టితో అమ్మకు విశిష్ట రూపం ఇస్తే.. ఆ తల్లికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన కర్మాచార్యులు కేసీఆరే. నిజానికి ఉద్యమ కాలంలోనే జన సంస్కృతి.. వారసత్వం.. ఆశలు.. ఆకాంక్షలు.. అనుభూతులు.. ఉద్వేగాల ప్రతిబింబంతో అమ్మ రూపం పోసుకున్నది. తెలంగాణ అస్తిత్వమంతా ఆ తల్లి విగ్రహంలోనే ఉన్నది. ధిక్కారం, జలం, జీవం, జన బంధాలకు ప్రతీకగా బతుకమ్మ పట్టుకున్నది. పాలమూరు, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల ప్రాతినిధ్యంతో గద్వాల, పోచంపల్లి, సిరిసిల్ల చేనేతను గుర్తుచేస్తూ జరీ అంచు చీర కట్టుకున్నది.నిజామాబాద్, వరంగల్ జిల్లాల ప్రాశస్తిని గుర్తుచేసుకుంటూ స్వర్ణకారుల జీవితాల్లో మెరుగులు దిద్దే ఆకాంక్షతో బంగారు నగలు, వడ్డాణం, ఖమ్మం జిల్లా నుంచి వెండి మట్టెలు పెట్టుకున్నది. వ్యవ సాయ సాంస్కృతిక చిహ్నాలుగా మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి మెట్ట పంటల ప్రసిద్ధి మక్కజొన్న కంకులు. భరతమాత ముద్దుబిడ్డ వారసత్వంగా కిరీటం, ఆ కిరీటంలో నల్లమల అడవుల్లో దొరికిన కోహినూర్ వజ్రం, నెత్తి మీద నిండైన కేశ సంపద, మోము మీద పది జిల్లాల పారవశ్యపు జీవకళ ఉట్టిపడేలా ప్రాణం పోశారు. కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ.. ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా తన స్వరూపం మార్చుకుంటూ అమ్మ ముఖంలోని జీవకళ తీరుగా పదేండ్లలో బంగారు తెలంగాణగా అవతరించింది.తెలంగాణ తల్లికి సృజనకారులు దైవరూపం దిద్దినట్టుగానే తెలంగాణ రూపురేఖలను కేసీఆర్ తీర్చిదిద్దారు. ఒక్కొక్క రంగాన్ని బొమ్మరిల్లు తీరుగా అల్లుకుంటూ వచ్చారు. ముందుగా మిషన్ కాకతీయ పథకం తెచ్చి చెరువులను తోడితే 15.05 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి, పల్లె జనజీవనానికి భరోసా దొరికింది.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్‌లోకి తీసుకువచ్చి చెరువులకు నీళ్లు వదిలి.. 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తే.. రైతాం గం ముఖం వెలిగింది. ధాన్యం దిగుబడి 5 రెట్లు పెరిగింది. ఆ భరోసాతో రైతులు అప్పులు కట్టుకున్నరు. ఇక అనుబంధరంగాల మీద దృష్టిపెట్టి గొర్రెల పథకం, చేప పిల్లల పంపిణీ, పాడి బర్రెల పంపిణీ, కులవృత్తుల పునర్నిర్మాణంతో గ్రామీణ ఆర్థిక పరిపుష్టి, పల్లె ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారభద్రతకు దారి చూపించారు. ఇది ప్రపంచబ్యాంకు నిపుణులకు సైతం అందని వ్యూహరచన. దేశంలో మరే ముఖ్యమంత్రి సాధించని ఘనత. 10.15 లక్షల టన్నుల మాంసం, 42.43 లక్షల టన్నుల చేపలు, ఏటా 60.53 లక్షల టన్నుల పాలు, 1,680 కోట్ల కోడిగుడ్ల ఉత్పత్తి వచ్చింది.జనం తినేకాడికి తిన్నరు, మిగిలింది అమ్ముకున్నరు. బలమైన మంచి తిండి అందుబాటులోకి రావటంతో జనం మొఖం మీద ఇంత జీవతెంపు వచ్చింది. రూ.లక్ష ఉన్న తలసరి ఆదాయాన్ని కేసీఆర్ రూ.3.5 లక్షలకు పెంచారు. తెలంగాణ వచ్చిన రోజుల్లో 1,000 యూనిట్లు కూడా లేని తలసరి విద్యుత్తు వినియోగం కొలత పెట్టి కొలిచినట్టు 2,200 యూనిట్లకు పెరిగింది. ఇంకో పది, పదిహేనేండ్లు రైతుబంధు, 24 గంట ల ఉచిత కరెంటు ఇచ్చి ఉంటే ఎక్కడివాళ్లు అక్కడ బాగుపడుదురు. రైతు తన సొంత పెట్టుబడితోని ఎవుసం చేసుకునే రోజులు కండ్లముందు సాక్షాత్కరించేవి. కేసీఆర్ కోరుకున్న బంగారు తెలంగాణ కూడా ఇదే. ఆ తల్లి సాక్షి గా రైతును రాజుగా చేసి చూడాలని కలలుగన్నడు. కానీ, మన దరిద్రం నెత్తిమీద కూసున్నది. యుద్ధం చేసే వీరుని చేతుల కత్తి గుంజి శక్తివైకల్యుల చేతుల పెట్టినం. ఇప్పుడు అనుభవిస్తున్నాం.

మొదటిపేజీ తరువాయి

# రేవంత్ సర్కారు ఆదేశాలను ధిక్కరించి..

## ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు కవిత భూమిపూజ

### కస్తూర్బా పాఠశాల సందర్శన

సారంగాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్‌చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వశిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

### సంజయ్ పార్టీ మారినా ప్రజలు కేసీఆర్‌తోనే..

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన కవిత స్పందించారు. సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ బస్టాండ్ లో నమూనా విగ్రహం ఆవిష్కరణ...

**తెలంగాణవీణ, కాప్రా**

కుషాయిగూడ హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్టాండ్ లో నిర్మించ తలపెట్టిన 36 అడుగుల భారీ హనుమాన్ విగ్రహాన్ని పోలిన నమూనా విగ్రహాన్ని గ్రామస్తులు సామూహికంగా ఆవిష్కరించారు. ఆదివారం కుషాయిగూడ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన ఆంజనేయస్వామి నమూనా విగ్రహానికి వేద పండితులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఓంకారంతో ఆంజనేయ నామాలను జపిస్తూ భజనలు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ... కుషాయిగూడ బస్టాండ్ లో 36 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నమూనా విగ్రహం మాదిరి 36 అడుగుల భారీ హనుమాన్ విగ్రహాన్ని కళాకారులు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు స్వచ్ఛందంగా విరాళాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.





మొదటిపేజీ తరువాయి

# బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ కోటి రూపాయలు ఇవ్వాలి

పుష్ప–2 ప్రీమియర్స్ సమయంలో హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ విషమ పరిస్థితుల్లో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజను పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతోనూ, కిమ్స్ ఆసుపత్రి డాక్టర్లతోనూ మంద కృష్ణ మాట్లాడారు. బాలుడికి అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, మంద కృష్ణ స్పందిస్తూ... బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ రూ.1 కోటి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆ బాలుడి సోదరి చదువులకు అయ్యే ఖర్చులు కూడా అల్లు అర్జున్ భరించాలని అన్నారు. మా అసోసియేషన్, ఇతర సినీ ప్రముఖులు కూడా మృతి చెందిన మహిళ కుటుంబానికి చేయూతనివ్వాలని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట నివారించడంలో విఫలమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ పేర్కొన్నారు. కాగా, తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడ్ని పరామర్శించేందుకు సినీ ప్రముఖులు, నేతలు ఎవరూ రాకపోవడం బాధాకరమని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మోహన్ బాబు ఎక్కడున్నారో తెలియదంటున్న పోలీసులు

మంచు ఫ్యామిలీ వివాదంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. కుటుంబంలో జరిగిన గొడవపై మంచు కుటుంబ సభ్యులు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో మంచు విష్ణు, మంచు మనోజ్ ల స్టేట్ మెంట్లను పోలీసులు రికార్డు చేశారు. అయితే, ఇప్పటి వరకు మంచు మోహన్ బాబు మాత్రం పోలీసులను కలుసుకోలేదు. ఆయన నుంచి తాము ఎలాంటి స్టేట్ మెంట్ రికార్డు చేయలేదని పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపారు.గొడవల నేపథ్యంలో లైసెన్స్ డ్ రివాల్వర్ ను హ్యాండోవర్ చేయాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేయగా మంచు విష్ణు తన గన్ ను అప్పగించారు. అయితే, మోహన్ బాబు మాత్రం ఇప్పటికీ గన్ అప్పగించలేదు. స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి వచ్చినపుడే గన్ అప్పగిస్తానని మోహన్ బాబు చెప్పినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం మోహన్ బాబు ఎక్కడున్నారనే విషయంపై తమకు ఎలాంటి సమాచారం లేదని పహాడీ షరీఫ్ పోలీసులు స్పష్టం చేశారు. తాను మెడికేషన్ లో ఉన్నానని, రెండు మూడు రోజుల్లో తానే విచారణకు హాజరవుతానని మోహన్ బాబు సమాచారం అందించారని చెప్పారు.

### అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి..?

మంచు ఫ్యామిలీ ఫాంహౌస్ వద్ద టీవీ రిపోర్టర్ పై దాడికి సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. కేసు తీవ్రత దృష్ట్యా పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్టు చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని మోహన్ బాబు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టేసిందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# నాచారంలో బీజేపీ బూత్ కమిటీల పర్వం...

## పోతగాని గోపాల్ గౌడ్ ఉప్పల్ సాధ్యత్వ నమోదు ఇంచార్జ్...

**తెలంగాణ వీణ/నాచారం:**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ బాబా నగర్ పరిధిలో జై హనుమాన్ శక్తి కేంద్ర ఇంచార్జ్ బిరాధర్ హనుమంత్ బూత్ %అశీ% 208,209,210 ల యొక్క బూత్ కమిటీ వేయటం జరిగింది.రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, సూచనల ప్రకారం బూత్ అధ్యక్షులుగా దర్శనాల వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్ జాదవ్, మహేష్ బిరాదర్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు మేడ్చల్ జిల్లా సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్ బొల్లం చంద్రమౌళి, డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్, నవీన్ కుమార్, అభిషేక్ గౌడ్,మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, నవీన్ గౌడ్,పాదం వెంకటేష్, శ్రీధరరెడ్డి,గోపి,ప్రతాప్ రెడ్డి మరియు బూత్ కమిటీ సభ్యులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు, వారి కుటుంబాల పక్షాన కృతజ్ఞతలు.

## వలిగొండ నరసింహ తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ ఫౌండర్.

**తెలంగాణ వీణ/ఓయూ:**

గురుకులాలలో, సంక్షేమ హాస్టలలో చదువుకుంటున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యతొ పాటు, పౌష్టిక ఆహారము, మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందిస్తూ, విద్యార్థులపై పెట్టుబడి ఖర్చు కాదని తెలంగాణ భవిష్యత్తు నిర్మాతలను తయారుచేస్తున్నామని, విద్యార్థులు అందరు తెలంగాణ సంపదని చెప్పి, అందరికీ కామన్ డైట్ అమల్లోకి తీసుకువచ్చి, గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు మంజూరుకు ఆదేశాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,మంత్రివర్గానికి , కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరికీ , సబ్బండ వర్గాల విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు చెప్పారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# బలమైన పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

## కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి .

### తాళ్లపల్లి రాజు ఆధ్వర్యంలోపలువురు యువకులు సిపిఐ లో చేరిక.

**తెలంగాణ వీణ/తార్నాక:**

బలమైన పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. తార్నాక డివిజన్లోని విజయ డైరీ వద్ద గల అంబేద్కర్ కమిటీ హాల్ లో యువ నాయకుడు తాళ్లపల్లి రాజు ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో పలువురు యువకులు చేరడం జరిగింది. వారందరినీ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ..ఈ దేశంలో అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉన్నప్పటికీ పేద వర్గాలకు సమస్యలు వచ్చినప్పుడు గుర్తుకు వచ్చేది కేవలం ఎర్రజెండా లేనని నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. పేద వర్గాల కోసం ఎర్రజెండాలు కొనసాగిస్తున్న పోరాటాల పట్ల యువకులు ఆకర్షితులు అయ్యి పార్టీలో చేరడం సంతోషదాయకమని భవిష్యత్తులో సికింద్రాబాద్ పరిధిలో మరిన్ని చేరికలు ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా సిపిఐ పార్టీఈ దేశ స్వతంత్రం నుండి మొదలుకొని నేటి వరకు విద్యా ,ఉపాధి, అవకాశాలు కల్పించాలని,నిరుద్యోగం, హింస, అసమానతలు, దోపిడి కి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేస్తూ శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అని కొనియాడారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చ వరకు ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేంతవరకు పోరాడుతుందని తెలియజేశారు. డిసెంబర్ 26 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడవాడల పెద్ద ఎత్తున నిర్వహించాలని, ప్రచారం కొనసాగించాలని దాని కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో...సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు, గౌరీ నాగరాజ్,శ్రీహరి,తాళ్లపల్లి రాజు, విక్కీ





శ్రీకాంత్, శ్రీధర్, చందు, రాహుల్, వెంకటేష్, రమేష్ పలువురు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు బండి సంఘీభావం

- కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందన్న కేంద్ర మంత్రి
- రాష్ట్ర వాటాను కూడా విడుదల చేయడం లేదని అసంతృప్తి

**కరీంనగర్ తెలంగాణవీణ**

సమగ్ర శిక్షా అభియాన్ సహా వివిధ కార్యక్రమాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మ్యాచింగ్ గ్రాంట్స్ ను విడుదల చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. దీంతోపాటు కేంద్రం విడుదల చేస్తున్న నిధులను కూడా దారి మళ్లిస్తోందని పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా నాయకులు కేంద్ర మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 19,600 మంది ఉద్యోగులు సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సహా వివిధ వర్గాల ప్రజలకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు అమలయ్యేదాకా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. అందుకోసం సంక్రాంతి తరువాత ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లిస్తున్నారని విమర్శించారు.



# గీతా వృత్తిపై జులుం చేస్తున్న జూపల్లి వ్యవహార శైలి మార్చుకోవాలి - విక్రమ్ గౌడ్

## ఎక్సైజ్ శాఖ మంత్రి నుంచి జూపల్లి కృష్ణారావును తప్పించాలి



**తెలంగాణవీణ, హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా గత కొంతకాలంగా కల్లుగీత వృత్తిపై కల్లు దుకాణాలపై అక్రమంగా ఎక్సైజ్ అధికారులు,నార్కోటిక్ అధికారులు,పోలీసులు దాడులు చేస్తున్నారని మంత్రి ఆదేశాలతోనే విచ్చలవిడిగా గీత కార్మికులపై కక్ష పూరిత చర్యలు చేస్తున్నారని ఈ చర్యను తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో గౌడలకు 25% వైన్స్ బార్ లలో రిజర్వేషన్ కల్పిస్తామని మరియు గీత కార్మికులకు అనేక సదుపాయాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మంచి చేయకపోగా కల్లుగీత కార్మికులపై అణిచివేత ధోరణితో ముందుకు వెళ్తున్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి చర్యలతోనే ప్రభుత్వాలు పడగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఎక్సైజ్ శాఖకు బీసీనే మంత్రిగా కొనసాగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వెలమ దొర జూపల్లి కృష్ణారావుకు ఆశాఖని కేటాయించడంతో కల్లుగీత వృత్తికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.శాంపిల్ల పేరుతో,కల్తీకల్లు నెపంతో నార్కోటిక్ అధికారులు పోలీసు అధికారులు..ఆబ్కారి అధికారులతో సహా అందరూ కలిసి ఏకకాలంలో హైదరాబాద్ తో సహా రంగారెడ్డి,మెదక్,నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో అప్రకటిత దాడులు చేసి వందలాది గౌడ బిడ్డలను జైల్లో పెట్టి చిత్ర్ హింసలకు గురి చేస్తున్నారు. దాదాపుగా ఆరు లక్షల కుటుంబాలు గీతా వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు .ఈ దాడులకు ప్రధాన కారకులు జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తిని ఎక్సైజ్ శాఖ ను బీసీ మంత్రి కేటాయించాలనీ, తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకొవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈడిగ శ్రీనివాస్ బీసీ యువజన సంఘం కార్యనిర్వక అధ్యక్షులు, విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఇంద్రమ్ రజక, గూడూరు భాస్కర్, కార్తీక్ గౌడ్, అర్జున్, మధుసూదన్, మోహన్ రావు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నా

## మాజీ,ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

**తెలంగాణవీణ,చేగుంట**

చేగుంట మండల కేంద్రంలో తల్లిదండ్రులు లేని అనాథ జంగల గణేష్ మరణించిన విషయం తెలుసుకొని వెళ్ళి జంగల గణేష్ పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన లిచేగుంట మాజీ ఎంపీపీ మాసుల,శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో,గొల్ల సత్యనారాయణ, గొల్ల అనిల్ ,తదితరులు పాల్గొన్నారు,



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిర్భ తేల్చాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# భవాని నగర్ లో మౌలిక వసతులు కల్పించండి

**ఎమ్మెల్యే మర్రి కి విన్నతి.. భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు**



**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఆదివారం భవాని నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవాని నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవాని నగర్ కాలనీలో బోరు వాటర్ తో పాటు మంచిది సమస్య ఇతర మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేటర్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
హైదరాబాద్


# అక్రమ నిర్మాణాలకు అడ్డేది ?

## ■ ఆగని సెల్లార్ నిర్మాణపనులు .... ■ చోద్యం చూస్తున్న అధికారులు...

తెలంగాణవీణ, మల్కాజిగిరి

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమనిర్మాణాదారులు అధికారులకు సవాల్ విసురుతూ యథేచ్ఛగా పనులను చక్కబెడుతున్నారు. అధికారులు మాత్రం పనులు జరగడం లేదని చెబుతుండగా, పనులు మాత్రం కొనసాగడం అధికారులు పనితీరుకు నిలువెత్తు నిదర్శనం. ఈస్టు ఆనంద్ బాగ్ చౌరస్తాలో సెల్లార్ నిర్మాణపనులను అధికారులు నిలిపివేసినా, పనులు మాత్రం జోరుగానే సాగుతున్నాయి. సర్కిల్ పరిధిలో పట్టణ ప్రణాళికా విభాగం పనిచేస్తోందా లేదా ననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇందకు అధికారులు నోటీసులు జారీచేసినా తమకేమి పట్టనట్లుగా సదరు నిర్మాణదారులు మాత్రం పనులను కొనసాగించడమే. సదరు నిర్మాణదారులతో మున్సిపల్ సిబ్బంది చేతులు కలిపడంతో అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా జరుగుతున్నాయనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది కనుసన్నల్లోనే నిర్మాణాలు జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. సెల్లార్ నిర్మాణాలతో పాటు ఆదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగానే సాగుతున్నాయి. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. యాప్రాల్ శైలీ గార్డెన్ చౌరస్తా ప్రధాన రహాదారి పక్కనే వెలిసిన కమర్షియల్ నిర్మాణంతో పాటు ఆదనపు షెడ్డు నిర్మాణం పనులు చేపట్టినా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.







# మీ వెంటే నేనుంటా

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ మహాసభలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి

## ఉపాధ్యాయ సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## సంవత్సరం గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం

## మీ వెంట ఏ ఉద్యమానికైనా నేను సిద్ధం....ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

తెలంగాణవీణ, షాద్ నగర్, డిసెంబర్ 16





ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించడానికి ఉపాధ్యాయులు చేసే ఏ ఉద్యమానికైనా నేను నా వైపు నుంచి సహాయ సహకారాలు అందిస్తానని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కృతమయ్యే వరకు ఉపాధ్యాయుల వెంట పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా 6వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఫెడరేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ సభ్యులకు మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అత్యంత గొప్ప ప్రతిభావంతులని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులదేనని అలాంటి ఉన్నత స్థానంలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసిన అన్ని సబ్జెక్టులకు సరిపోవు ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయులను నియమిస్తానని ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఇప్పటివరకు నిర్లక్ష్యం చేస్తుందని, ఉపాధ్యాయులను నియమించ కుంటే పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత ఎక్కువ శాతం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. సరియైన మౌలిక వసతులు లేని పాఠశాలల్లో ఒకవైపు విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులు లేక, మరొక వైపు ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు లేక విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు అన్ని రకాల వసతులు కల్పించాలని పాఠశాలల్లో ఏ ఏ రకాల అవకాశాలు ఉంటే బాగుంటాయో వాటన్నింటినీ తెలుసుకొని అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులపై పని ఒత్తిడి ప్రారంభించొద్దని, పని ఒత్తిడి భారం పెరిగితే ఉపాధ్యాయులు సరిగ్గా పనిచేయలేరని, పని ఒత్తిడి భారం లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తెస్తారని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే వారు చేసే ఏ ఉద్యమానికైనా వారి వెంటే నేను సిద్ధం అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లులపై సందిగ్ధత...

## రేపటి లిస్టు నుంచి తొలగింపు!

సోమవారం లోక్‌సభ బిజినెస్ అజెండాలో కనిపించని బిల్లులు

మోదీ సర్కారు ఊహించని నిర్ణయం

ప్రస్తుత సమావేశాలకు మరో నాలుగు రోజులే సమయం

ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో సోమవారం (డిసెంబర్ 16) ఈ బిల్లులను ప్రవేశపెట్టబోతున్నట్టు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. లోక్‌సభ సోమవారం బిజినెస్ అజెండా నుంచి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులను తొలగించింది. ఈ మేరకు అప్‌డేట్ చేసిన లిస్టులో ఈ బిల్లులు కనిపించడం లేదు. దీంతో ఈ బిల్లులు చట్టసభల ముందుకు రావడంపై సందిగ్ధత నెలకొంది. కాగా, ఈ బిల్లులను కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ సోమవారం సభలో ప్రవేశపెడతారని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఆ మేరకు లిస్టులో కూడా చేర్చింది. అవగాహన కోసం ఎంపీలకు బిల్లుల కాపీలను సైతం పంపిణీ చేసింది. అంతలోనే ఈ పరిణామం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

ఈ బిల్లులను తిరిగి ఎప్పుడు సభలో ప్రవేశపెడతారనే విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. సోమవారాన్ని మినహాయిస్తే మరో నాలుగు రోజులే మిగిలి ఉంటాయి. మరి ఈ సెషన్‌లోనే సభ ముందుకు బిల్లులను తీసుకొస్తారా... లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ ఇక లేరు!

గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జాకీర్ హుస్సేన్

అమెరికాలో చికిత్స పొందుతూ కన్నుమూత

సంతాపం తెలిపిన చంద్రబాబు, లోకేశ్, జగన్

భారతదేశం గర్వించదగ్గ సంగీత కళాకారుడు, ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జాకీర్ హుస్సేన్ అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత శాస్త్రీయ సంగీత రంగంలో విషాదం అలముకుంది. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ జాకీర్ హుస్సేన్ మృతిని నిర్ధారించింది. ఆయన గత కొంతకాలంగా హృదయ సంబంధ సమస్యలతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. "వహ్ తాజ్" అంటూ అప్పట్లో ఆయన నటించిన తాజ్ మహల్ టీ యాడ్ ఎంతోమందిని అలరించింది.పద్మభూషణ్, గ్రామీ అవార్డు విజేత జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్ సంతాపం తెలియజేశారు. తబలా మ్యాస్ట్రో జాకీర్ హుస్సేన్ మృతి విషాదం కలిగిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత శాస్త్రీయ సంగీతం రంగంలో ఆయన శిఖర సమానుడని కీర్తించారు. సంగీత ప్రేమికులను ఆయన తన తబలా ప్రదర్శనలతో సమ్మోహితులను చేశారని, అనేక తరాల సంగీత ప్రేమికులను స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. సంగీత ప్రపంచంలో ఆయన వారసత్వం కొనసాగుతుందని ఆశిస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇక, ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... జాకీర్ హుస్సేన్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సంగీత ప్రపంచం ఒక ప్రకాశవంతమైన దిగ్గజాన్ని కోల్పోయిందని తెలిపారు. ఆయన తన అసమాన నైపుణ్యంతో ప్రపంచ సంగీత ప్రేమికులను కట్టిపడేశారని కొనియాడారు. అటువంటి సంగీత జ్ఞాని మృతి పట్ల కోట్లాది అభిమానులతో కలిసి తాను కూడా విచారిస్తున్నానని తెలిపారు. వైసీపీ అధినేత జగన్ స్పందిస్తూ... తబలా మ్యాస్ట్రో జాకీర్ హుస్సేన్ ఇక లేరని తెలిసి తీవ్ర విచారానికి గురైనట్టు తెలిపారు. భారత శాస్త్రీయ సంగీత రంగంపై చెరగని ముద్రవేశారని, ఆయనొక దిగ్గజ సంగీతకారుడని కీర్తించారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని జగన్ ట్వీట్ చేశారు.



# కేసు విచారణ కారణంగా శ్రీతేజ్ ను కలవలేకపోతున్నా: అల్లు అర్జున్

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటన

రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు

బాలుడ్ని అల్లు అర్జున్ పరామర్శించలేదంటూ విమర్శలు!

స్పందించిన అల్లు అర్జున్

డిసెంబరు 4వ తేదీ రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో ప్రదర్శిస్తున్న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరగడం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, అల్లు అర్జున్ ఇంతవరకు ఆ బాలుడ్ని పరామర్శించలేదంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కేసు విచారణ జరుగుతున్నందున తాను శ్రీతేజ్ ను కలవలేకపోతున్నానని విచారం వ్యక్తం చేశారు. బాలుడు శ్రీతేజ్ పరిస్థితి పట్ల తాను ఎంతో బాధపడుతున్నానని, దురదృష్టకర ఘటనలో గాయపడిన ఆ చిన్నారి ఇప్పటికీ ఆసుపత్రిలోనే ఉండడం తనను వేదనకు గురిచేస్తోందని పేర్కొన్నారు.

కేసు విచారణలో ఉన్నందున ఆ బాలుడ్ని, బాధిత కుటుంబాన్ని కలవకూడదన్న సలహా మేరకు తాను పరామర్శకు రాలేకపోతున్నానని అల్లు అర్జున్ వివరణ ఇచ్చారు. బాధిత కుటుంబం క్షేమంగా ఉండాలని తాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. బాలుడు శ్రీతేజ్ వేగంగా కోలుకోవాలని కోరుకుంటున్నానని, వీలైనంత త్వరలోనే బాలుడి కుటుంబాన్ని కలవాలనుకుంటున్నానని పేర్కొన్నారు.

# 2వ విడత గొర్ల పంపిణీ కై నగదు బదిలీ 2 లక్షల రూపాయలు అమలు చేయాలి.

**జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.**

**గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ.**

**తొర్రూరు డిసెంబర్ 15 (తెలంగాణవీణ):**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందల అది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నెట్టలమదు మరియు తదితర మందులు



సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ చేసి హామీని నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బీద మైనార్టీలకు మదరసాలు దోహద పడతాయి

**- ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్**

**రామచంద్రపురం : డిసెంబర్ 15, తెలంగాణవీణ:**

ముస్లిం మైనార్టీలలో నిరుపేద పిల్లల విద్యాభ్యాసానికి, జీవన శైలి పై అవగాహన పెంపొందించేందుకు మదర్సాలు దోహదపడతాయని ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ ఖదీర్ అన్నారు.

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ మదరసా లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్ని ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడానికి తమ వంతు సహకారం అందిస్తూ,సమాజ శ్రేయస్సుకు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ , టీపిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, అబ్దుల్ ఖయ్యూం,మహమ్మద్ సాబీర్, సయ్యద్ ఇర్ఫాన్, ఇలియాస్, శ్యాం కుమార్, శ్రీకాంత్, అజీమ్,కరీం తదితరులు పాల్గొన్నారు.








# శ్రీవల్లి సేవా సంస్థ లోగోను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**కరీంనగర్, తెలంగాణవీణడిసెంబర్,15**

శ్రీవల్లి సేవా సంస్థ లోగోను రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఆలయాల్లో భక్తులకు వివిధ రకాల వాలంటరీ సేవలు అందించే ఉద్దేశంతో ఏర్పాటైన శ్రీవల్లి సేవా సంస్థ ఆశయాలను ఆయనకు కొనియాడారు. భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు సంస్థ కృషి చేయాలని మంత్రి నిర్వాహకులను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రముఖ ఆలయాలలో ఆధ్యాత్మిక ఉత్సవాల సందర్భంగా శ్రీవల్లి సేవా సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు మల్లెబోయిన పుష్పలత, సాకుంట పద్మ, పెందోటలలిత, భార్గవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# విజయపురి కాలనీ ఫేస్2 నూతన కార్యవర్గం ఎన్నిక.... అధ్యక్షుని గా ప్రశాంత్ రెడ్డి ..

**తెలంగాణవీణ మేడిపల్లిడిసెంబర్ :15**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విజయపురి కాలనీ ఫేస్ 2 లో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా టి. ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిచ్. కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎ. రాజ్ మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి కె. బాలకృష్ణ, కోశాధికారి టి. రాజేందర్,గౌరవ అధ్యక్షులు పి. భూపాల్ రెడ్డి,ముఖ్య సలహాదారులు గా ఎ.ప్రతాప్ రెడ్డి, సిచ్. నరసింహ రెడ్డి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు టి. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. నా పై నమ్మకం తో గెలిపించిన మీ సహాయసహకారాలు మరవనని తెలిపారు.కాలనీ అబివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీ సమస్యల కోసం అందరం కలసి కట్టుగా ముందుకు సాగుదమని ఎలాంటి సమస్యలు ఉన్న, ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.



# ఎమ్మెల్యే జీఎస్సార్ ఆశీస్సులతో మొగుళ్ళపల్లికి 108 సేవలు

**తెలంగాణవీణ మొగుళ్లపల్లి మండలం:**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులోకి వచ్చాయని, గత కొన్నేళ్ళుగా మొగుళ్లపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులో లేని కారణంగా మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవారని, మరికొందరు ఆర్థికలేమిటో ప్రాణాలను కోల్పోయేవారని, దీంతో మండల ప్రజల సౌకర్యార్థం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్ళపల్లి మండల ప్రజల మీద ఉన్న ప్రేమతో 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం రోజు భూపాలపల్లిలో జరిగిన మంత్రుల పర్యటనలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. కాగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అయ్యప్ప భక్త సమాజం ఎటు పోతుంది?

**వ్యక్తుల మధ్యన మనస్పర్ధలతో రెండు వర్గాలుగా చీలిందా?**

**ఆధిపత్య పోరులో సామాజిక వర్గాలదేనా ప్రధాన బాధ్యత**

**తెలంగాణవీణ, షాద్ నగర్, డిసెంబర్ 16**

కులమతాలకతీతంగా అయ్యప్ప స్వామి మాలలు వేసుకుని, భాహ్య బంధాలను మండలం రోజులు విడనాడి, ఆ కులము ఈ కులము అని తేడా లేకుండా మనదంతా అయ్యప్ప స్వామి కులం అనే రకంగా ఎన్ని పనులు చేసుకున్నప్పటికిని అన్ని పనులలో స్వామి స్మరణ ధ్యేయంగా, మనసు నిండా స్వామిని ఉంచుకుని ఒక పూట భోజనం చేస్తూ, రెండు పూటల సన్నిధానంలో పూజలు చేస్తూ ఎక్కడ పడిపూజ జరిగితే అక్కడికి వెళ్లి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామిని సేవించి అయ్యప్ప భక్తులు రెండుగా చీలిపోతున్నారేమోనని పట్టణ ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి కారణం లేకపోలేదు, ఒకప్పుడు సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంతా ఒక్కటే అని నడుచుకున్న స్వాములు ఈరోజు రెండుగా విడిపోయి ఒక వర్గం ఒక దగ్గర మరొక వర్గం ఇంకొక దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఇందుకు తావిస్తుంది. భగవత్ సాన్నిధ్యంలో కఠోర కఠిన దీక్షలు చేస్తున్న ఈ స్వాముల మెదడులలో ఇలాంటి ఆలోచనలు ఎందుకని, స్వామి ఒక్కడైనప్పుడు భక్తులు ఒక్కటి కాకూడదా అని ఆలోచిస్తున్నారు. రెండుగా చీలి రెండు చోట్లలో అన్నదానాలు ఏర్పాటు చేయడం వలన స్వాముల లో కూడా ఎక్కడికి వెళ్లాలో తెలియని సందేహ పరిస్థితిలో ఉన్నారు. అన్నదానాలకు కూడా ముందుకు వచ్చే దాతలు ఇక్కడ ఇస్తే అక్కడ నిష్ఠూరకం అవుతామని, అక్కడ ఇస్తే ఇక్కడ నిష్టూరమవుతామని వెనకడుగులు వేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇదంతా పరిశీలిస్తే అయ్యప్ప స్వాముల లో కూడా సీనియర్ జూనియర్ అనే ఆలోచనలు ఉన్నట్లు అనిపిస్తుంది. ఏది ఏమైనాప్పటికిని ప్రస్తుతం సంతోషపడే విషయం ఏమిటంటే మహా పడిపూజ కార్యక్రమం మాత్రం ఒక్కసారి నిర్వహిస్తున్నారు. రాబోవు కాలంలో ఇలాగే జరిగితే పట్టణ ప్రజలు రెండు మహా పడిపూజ కార్యక్రమాలు చూడవలసి వస్తుందో ఏమో. ఒక దగ్గర ఒకే సామాజిక వర్గానికి చెందినవారు తమ ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారని అపోహ ప్రజల్లో ఉండనే ఉందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. ప్రతి నాలుకకు ఒక రుచి, ప్రతి పుర్రెకో బుద్ధి లాగ అయ్యప్ప స్వాముల పరిస్థితి కూడా ఒక్కతాటిపై కాకుండా, రెండు వర్గాల పోరుగా లేకుండా అంతా సామరస్యంగా కలిసిపోయి మనమంతా ఒకటే భక్త సమాజం అనే విధంగా అందరి మనసుల్లో మెదలాలని ఆ రకంగా ఆ అయ్యప్ప స్వామి అందరినీ ఆశీర్వదించాలని పట్టణ ప్రజలు అయ్యప్పను వేడుకుంటున్నారు. ఏది జరిగినా అంతా మన చేతుల్లోనే ఉంటుంది అది మంచైనా లేక చెడైనా స్వామియే శరణమయ్యప్ప

# "పాటల పల్లకిలో 32 గంటల దగా పడ్డ కళాకారుల డప్పుల మోత"

**ఈ నెల 12-13 వ తేదీలలో తెలంగాణ ప్రజా కవి-గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ నిరుద్యోగ "పాటల పల్లకిలో 32 గంటల దగా పడ్డ కళాకారుల డప్పుల మోత"**

**జన్నారం 15 డిసెంబర్(తెలంగాణవీణ)**

ఈ నెల 12-13 వ తేదీలలో తెలంగాణ ప్రజా కవి-గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్నఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి లో పాటల పల్లకిలో 32 గంటలు దగా పడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రం లోనీ 33 జిల్లాల నిరుద్యోగ కళాకారుల 10 సంవత్సరాల గోసలు,తెలంగాణ ఉద్యమంలో కవుల-కళాకారుల ప్రాముఖ్యతను,గత ప్రభుత్వంలో కళాకారులకు జరిగిన అన్యాయాలను తమ పాట ,మాటరూపంలో వివరిస్తూ కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యధితిగా సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ హాజరై కళాకారుల పక్షాన నిలబడి ప్రభుత్వం,రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లి కళాకారులకు ఉద్యో గాలిచ్చి న్యాయం చేయాలని విన్నవిస్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో"తెలంగాణ ఉద్యమ ధూంధాం"కళాకారులు లింగంపెల్లి రాజలింగంమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మా ఆటా-పాటల ద్వారా ప్రజల్ని చైతన్య పరిచామని,ఉద్యమానికి ఊతమిచ్చమన్నారు,,,గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తమకు ఉద్యాగాలు కల్పిస్తారని మా కుటంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటారని ఆశాభావం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొండుకూరి రాజుఆకుల నరేష్ ,కొంకటి రాజేశ్వరి, శారద , కిషన్ హరీష్ రాజేందర్ పాల్గొన్నారు.




# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత**

**పటాన్చెరు : డిసెంబర్ 15,తెలంగాణవీణ:**

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన భోగయ్య కుమారుడు శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స కోసం మంజూరైన 2 లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఆదివారం ఎంఎల్ఏ జిఎంఆర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు.

# ఓక్ ట్రీ ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవం

## పాల్గొన్న ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు, ముఖ్యఅతిథిగా అపర్ణ సురభి

**శేరిలింగంపల్లి తెలంగాణవీణ న్యూస్ డిసెంబర్ 15**

మదినగూడ లో మంజీరా లైన్ రోడ్ లో 2017లో స్థాపించబడిన ఓక్‌ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్, తన 8వ విద్యాసంవత్సరాన్ని జరుపుకుంటుంది, ప్లే గ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులకు అందించబడుతుంది. పాఠశాల ప్రాజెక్ట్ - ఆధారిత కార్యాచరణ- ఆధారిత అభ్యాసాన్ని నొక్కిచెప్పే సమగ్ర పాఠ్యాంశాలను అనుసరిస్తుంది, విద్యార్థులు అభివృద్ధి చెందగల డైనమిక్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. 16 సంవత్సరాల అనుభవాన్ని తీసుకువచ్చే ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రీ రావు నాయకత్వంలో, పాఠశాల ఒత్తిడి లేని వాతావరణాన్ని నిర్ధారిస్తూ విద్యా నైపుణ్యం కోసం లక్ష్యంగా పెట్టుకుంది. దాని ప్రగతిశీల విధానానికి అనుగుణంగా, పాఠశాల రాబోయే విద్యా సంవత్సరానికి మాంటిస్సోరి తరగతి గదిని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది, ఇది మరింత పెంపొందించే అభ్యాస స్థలాన్ని అందిస్తోంది. ఓక్‌ట్రీ లోని పాఠ్యాంశాలు సంతులిత విద్యను అందిస్తాయి, శాస్త్రీయ పాశ్చాత్య నృత్యం, యోగా కుంగ్‌ఫు వంటి పాఠ్యేతర కార్యకలాపాలతో విద్యావేత్తలను కలపడం. విద్యార్థులు వారి మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించే ఆనందకరమైన, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా అన్వేషించడానికి ఎదగడానికి ప్రోత్సహించబడ్డారు. డిసెంబర్ 14న, పాఠశాల తన 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది, ప్లేగ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే ఒక శక్తివంతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపర్ణ సురభి విచ్చేశారు. పిల్లలను శ్రద్ధగా, అంకితభావంతో పెంచడం, అలాగే పిల్లల విలువలను రూపుమాపడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసిన అపర్ణ సురభి రాబోయే విద్యా సంవత్సరంలో మాంటిస్సోరి పద్ధతిని ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రిన్సిపాల్ గాయత్రీ రావు పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో 10వ తరగతి వరకు విస్తరించే తరగతులతో పాఠశాల ఆఫర్లను విస్తరించాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించారు. ఈ విస్తరణ అభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వినూత్నమైన ఆకర్షణీయమైన బోధనా పద్ధతులను తెస్తుంది. అనుభవం బలమైన పునాది సమగ్ర అభివృద్ధికి నిబద్ధతతో, ఓకే ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్ రాబోయే సంవత్సరాల్లో నిరంతర విజయానికి సిద్ధంగా







# తెలంగాణషెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం స్టేట్ మెంబర్ గా ప్రణవ్ కుమార్.

**జన్నారం 15 ఆగస్టు(తెలంగాణవీణ**



షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ స్టేట్ ఎక్యూటీవ్ మెంబర్ గా మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మగ్గిడి ప్రణవ్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు ఆ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ డీ సుదర్శన్ బాబు నుండి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మగ్గడి ప్రణవ్ కుమార్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల సంక్షేమ కోసం ,హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తనకు పదవిని కట్టబెట్టిన స్టేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ బాబుకు, స్టేట్ జనరల్ సెక్రెటరీ దాసరి రవీందర్ కు, కోశాధికారి సత్యనారాయణలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలియజేశారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూర్, తెలంగాణవీణ, డిసెంబర్ 15,**

మండలం లోని నీరుకుళ్ల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల లో 2003-2004 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలోని చెన్నకేశవ దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వవిద్యార్థులు బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు, 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు అప్పటి ఉపాధ్యాయులు, సమ్మయ్య, బ్రహ్మయ్య, సిద్ది రాజయ్య, లక్ష్మయ్య,వెంకన్న,నిర్మల దేవి, మాధురి దేవి లను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలు ఇచ్చి , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లుగా అర్షం రాజ్ కుమార్, పత్తిపాక చంద్ర శేఖర్, నరేష్, సి హెచ్ రాజు,నృతని రాజు, మహేందర్, రాధిక వ్యవహారించారు. ఈకార్యక్రంలో విద్యార్థులు చంద్రమౌళి, రాజి రెడ్డి, మధు రాజేష్ కన్నా, అనిల్ శ్రీకాంత్ నవత, మమత, శిరీష,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం

## -బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్

## -ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా సుకోవాలి

**ఇబ్రహీంపట్నం, 15 డిసెంబర్ తెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ ఆదివారం రోజు అంబేద్కర్ కమిటీ సభ్యులకి 25 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దొంతమోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు. విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు. విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన దొంతమోని నరేందర్ గౌడ్ కి అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్,గుడుగుంట్ల రమేష్,పోలే జంగయ్య,గడ్డమీద యాదయ్య,నల్లవెల్లి లక్ష్మయ్య,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం బియ్యం అందజేత

**తెలంగాణవీణ ఆలేరు మండలం డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం చేసి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, మండల నాయకులు మో రిగాడి అశోక్,సముద్రాల కుమార్,గ్రామ కమిటీ సెక్రెటరీ దూడల శ్రీధర్, ప్రభాకర్, ఉపేందర్,బాలయ్య, రవీందర్, శ్రీను, పాపయ్య, ఎల్లయ్య, మల్లేశం, నర్సింగరావు,ప్రశాంత్, తిరుమలేష్, శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.



# “కానులవిందుగా జరిగిన శివ కేశవ గిరి ప్రదక్షిణలు”

**తిమ్మాపూర్ మండలం తెలంగాణవీణ**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామం లో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం లో ఘనంగా శివ కేశవ గిరి ప్రదక్షిణలుజరగగాయి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం ఆలయ అర్చకులు ఆలయ ప్రత్యేకత వివరిస్తూ ప్రతి ఏటా హెూలీ పండుగ రోజు శివపార్వతుల కళ్యాణం,శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం రంగ రంగ వైభంగా జరుగుతాయి అని భక్తులు వేల సంఖ్యలో వస్తారని వివరించారు







# పాముకాటుతో యువరైతు మృతి

**తెలంగాణవీణ ఆలూరు మండలం డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో యువరైతు సత్తయ్య పాము కాటు తో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన యువరైతు బండి సత్తయ్య 45 సంవత్సరాలు తమ వ్యవసాయ బావి దగ్గర పశువులకు మేతవేయడానికి గడ్డివాము దగ్గరికి వెళ్లి గడ్డిలో చెయ్యి పెట్టి లాగడంతో పాము కుడి చేతికి మూడుసార్లు కాటు వేసింది పక్కన ఉన్నటువంటి రైతులు వెంటనే ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉంది అని డాక్టర్ చెప్పడంతో వెంటనే జనగాం ప్రభుత్వ దావకానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు మృతుడికి కుమారుడు భార్య ఉన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు

## హుజూర్ నగర్ లో త్వరలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం.

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు

**తెలంగాణవీణ న్యూస్ హుజూర్నగర్**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, శాసనాల నాగ సైదయ్య, కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన మున్నూరు కాపు సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తిగత స్వార్థంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని, వ్యక్తిగత ప్రయోజనాల కన్నా మున్నూరు కాపు సంఘ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించేందుకు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మున్నూరు కాపు మిత్రులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మున్నూరు కాపులు నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కీలకమైన పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో , రాష్ట్రంలో మంత్రులుగా మున్నూరు కాపు ఎంతో మందికి పదవులు ఇచ్చిందని, పార్లమెంటు, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రంలోని ఇతర కులాలకు ఏర్పాటు చేసిన విధంగానే మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్



ప్రభుత్వ మున్నూరు కాపులకు న్యాయం చేస్తున్న నమ్మకం ఉన్నదని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, సహకార సంఘం ఎన్నికల తో పాటుగా మున్సిపల్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ గా పుంజాల అలేఖ్య, ప్రభుత్వ విప్ గా ఆది శ్రీనివాస్ కు అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించనున్నదని తెలిపారు. లిహుజూర్ నగర్ లో త్వరలో నియోజకవర్గ స్థాయిలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. మున్నూరు కాపుల అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కాసర్ల నాగేశ్వరరావు, ఆవుల వెంకటయ్య, కడియం శ్రీనివాసు, కాల్వ లక్ష్మయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, కాలవ చిన్న వెంకటేశ్వరరావు, ఆవుల సతీష్, అమరోజు గోపయ్య, ఎలిశెట్టి వెంకటేశ్వరావు, తోట నరసింహారావు పాల్గొన్నారు.

# అనాధలకు అండగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణవీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో గత 14 రోజుల క్రితం మరణించిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందడం జరిగింది 15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది ఇప్పుడు బాల నర్సయ్య మృతితో వారి పిల్లలు అనాధలుగా మారారు బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు నికిషా కొడుకు సాత్విక్ వారికి ఇప్పుడు తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన ఎంఎల్ఏ తక్షణసాయంగా 10,000 రూపాయలు అందజేశారు. ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి వెంటనే డిఇఓ కి ఫోన్ చేసి పిల్లలకి తక్షణమే యాదగిరిగుట్ట హాస్టల్స్ లో సీట్లు కేటాయించాలని విన్నవించడం జరిగింది సానుకూలంగా స్పందించిన డి ఈ ఓ. హాస్టల్స్ లో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుడిగ పెంటయ్య గౌడ్, భరత్ గౌడ్, అంకతి బాలయ్య, కేదారి గౌడ్, గౌటే లక్ష్మణ్ రేణికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోద్దుల బిక్షపతి, గౌరవ అధ్యక్షులు రేగొండ జగన్నాథం, బొద్దుల స్వామి, రేణికుంట పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ కోరే వీరయ్య, నాయకులు నాగపురి భాస్కర్, కోరె మల్లయ్య, బుడిగే నరసయ్య, కొక్కొండ సిద్దులు, రంగాంజనేయులు గౌడ్, నాగపూరి సదానందం, పొసుగొండ రాములు, రంగ రాములు, బుడిగ శ్రీను, పొసుగొండ ఉపేందర్, కోరే కృష్ణ, రంగ లక్ష్మణ్ ఇతర రేణికుంట గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మేళ్ల బాయి తండాలో ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

### విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

### తండావాసుల సాదర ఆహ్వానం, ఎమ్మెల్సీ కి సన్మానం

### ప్రతిష్ట సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**తెలంగాణవీణ, షాద్ నగర్, డిసెంబర్ 16**

ఫరూక్ నగర్ మండలంలోని మేళ్లబాయి తండాలో ఈరోజు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని తండావాసులు సాదరంగా ఆహ్వానించి, ఆయనను సత్కరించారు. విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ప్రతిష్టించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దంటూ, ఎక్కడో గ్రామాలకు సుదూరంగా ఉండే తండాలలో దేవాలయాలను ఏర్పాటు చేసుకోవడం, విగ్రహాలను ప్రతిష్టించి తమ భక్తి ప్రపత్తులను చాటుకోవడం, తమ తండాల అభివృద్ధికి తామే పాటుపడడం చాలా సంతోషాన్నిస్తుందని, అందరూ ఇలాగే ఐకమత్యంగా ఉండి తమ తండాల అభివృద్ధిలో ముందుండాలని ఆ భగవంతుని ఆకాంక్షించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నేనావత్ దేవి హన్య నాయక్, సర్పంచ్ రవి సుగుణ, బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, తదితర నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.



# మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, 15 డిసెంబర్ తెలంగాణవీణ**

రంగారెడ్డి జిల్లా, మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణ ఏర్పాటుకై యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రూ 1,00,116/- లు ( ఒక లక్ష వంద పదహారు రూపాయలు)ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్ అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మందలింగం ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య పోలే జంగయ్య గడ్డమీద యాదయ్య నల్లవెల్లి లక్ష్మయ్య మాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై దాడికి నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**నేరేడుచర్ల, డిసెంబర్ 15 (తెలంగాణవీణ)**

రైతులపై దాడికి నిరసనగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్లలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రైతు సంఘం నాయకుడు అంబటి బిక్షం, హుజూర్నగర్, కోదాడ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ శనివారం ఢిల్లీలో రైతుల మీద బయోగ్యాస్ తో దాడి చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మి ప్రధాన కార్యదర్శి పావని, పిడిఎస్ నియోజకవర్గ నాయకుడు వినయ్ కుమార్ టి యు సి ఐ నియోజకవర్గ నాయకులు రజాక్, నాగేంద్ర, యాదగిరి, లక్ష్మయ్య, దేవయ్య లక్ష్మమ్మ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పిసీసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్బంగా పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణి

**తెలంగాణవీణ బ్యూరో కోరుట్ల న్యూస్ (డిసెంబర్ 15)**

కోరుట్ల పట్టణం లోని సాయిబాబా గుడి ఆవరణలోని, పేదలకు మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్బంగా బి సి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ అద్వర్యం లో దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మధు యాష్కి గౌడ్ తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర వహించారని, అన్నారు. ఉద్యమ సమయంలో పార్లమెంట్ లోపల, బయట అనేక పోరాటాలు చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కృషిచేసి, ఆనాటి పెద్దలను ఒప్పించి తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించారాని అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్పల్లి బ్లాక్ అధ్యక్షుడు మహేందర్ రెడ్ట్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింబాద్రి, ఎడ్ల రమేష్, సంగని శంకర్, అయిలి గణేష్ రెడ్డి, సురకంటి అరుణ్ రావు, కొత్తపల్లి శంకర్, మంద వెంకటేష్, ముంజరాజం, జనిల్, పరశు తుకారం, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

**తెలంగాణవీణఆలేరు మండలం డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు మురళి సీనియర్ నాయకులు మల్లయ్య, హనుమంతు, రాజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మంచు కుటుంబంలో మరో వివాదం..

## మనోజ్‌ను మళ్లీ టార్గెట్ చేసిన విష్ణు

మంచు ఫ్యామిలీలో వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. జల్‌పల్లిలో మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి.. మంచు మనోజ్ గేట్ బద్దలుకొట్టిన ఘటన మరవకముందే తాజాగా మరో వివాదం చోటుచేసుకుంది. ఇంట్లో కరెంట్ ఆపేసి తనను చంపాలని చూస్తున్నారని పహాడీషరీఫ్ పీఎస్‌లో మరోసారి ఫిర్యాదు చేయనున్నాడు మంచు మనోజ్ కుమార్. మోహన్ బాబు భార్య.. మంచు మనోజ్ తల్లి నిర్మల దేవి బర్త్‌డే పార్టీ శనివారం రాత్రి జరుగుతుండగా.. మంచు విష్ణుకి చెందిన మనుషులు జనరేటర్‌లో పంచదార పోశారంటూ ఆరోపించారు. దీంతో తన ఇంట్లో విద్యుత్ సరఫరా ఆగిపోయిందని.. చీకట్లో ఉన్న మమ్మల్ని అటాక్ చేయాలనే ఇలా చేశారంటూ మనోజ్ వెల్లడించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

## -విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో

## పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**శేరిలింగంపల్లితెలంగాణవీణన్యూస్ 15**

కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మియాపూర్ ఆల్విన్ క్రాస్ రోడ్ లోని బాంకెట్ హాల్ లో నిర్వహించారు.24 ఏళ్ల కిందట చదువుకున్న విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకున్నారు.వివిధ ప్రాంతాలలో స్థిర పడిన వారంతా వచ్చారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా ఆడి పాడారు. ఈ పాతికేళ్లలో జీవన పోరాటంలో విద్య, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు బాధ్యతల్లో మునిగి తేలే ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒకరోజుని మరలా మిత్రులు, ఉపాధ్యాయులతో గడిపి, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోజకులైనప్పుడే ఉపాధ్యాయులు ఆనందపడతారన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరికి జ్ఞాపకమని, ఆ వయస్సులో చేసిన అల్లర్లు, చిలిపి పనులు ఎప్పటికి మర్చిపోలేరని, వాటితో పాటు చిన్న నాటి నేస్తాలను మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, స్వర్ణ లీలా,రామలింగ రాజు, శ్యామల దేవి, విజయమ్మ, ఈశ్వరమ్మ,కృష్ణా రెడ్డి, సౌభాగ్య లక్ష్మి,పూర్వ విద్యార్థులు సోమేశ్, భూపతి, వి.రవి,రాజు,ఆర్.రమేష్, మహేష్,సాద నరేష్, సురేందర్, సతీష్, నాగరాజు,లక్ష్మి,ఫాహీమ, ఆర్తి





# ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది...

**- మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి.**

**- ఆర్భాటాల కోసం తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమి లేదు.**

**- ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం.**

**కమలాపూర్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్**

**తెలంగాణవీణ కమలాపూర్ డిసెంబర్ 15**

ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కన్నూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ,బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నమని,కమలాపూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఎస్డిఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్స్,డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించామని అన్నారు.ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కోసం కృషి చేస్తున్నామని,ఇప్పటికే నిధులు కేటాయించామని అన్నారు.


**కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..**

అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని,పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలని,అందుకే లేని పోనీ అపోహలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి తనకు లేదని మండిపడ్డారు.ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.









# సీఎం కప్ క్రీడాకారులకు టీ షర్టు వితరణ

**శంకరపట్నం డిసెంబర్ 15 తెలంగాణవీణ**

సీఎం కప్ క్రికెట్ పోటీలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ హిసాముద్దీన్ టీ షర్టు వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య హాజరై క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.బసవయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా సీఎం కప్ పోటీలలో వాలీబాల్,కోకో,కబడ్డీ, అట్లాంటిక్స్ గ్రామాలలోని యువతీ,యువకుల నైపుణ్యతను వెలికితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్,వంగోస్ సంపత్,గుర్రం శ్రీనివాస్,పార్టీ నాయకులు బండారు తిరుపతి,మొలంగూరి సదానందం,కొత్తపెల్లి రవి, మొహమ్మద్ చాంద్ పాషా,గుర్రం వీరస్వామి పాల్గొన్నారు.



# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్

**ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 న చలో**

**అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి**

**పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**

**తెలంగాణవీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15**

తెలంగాణ లోని అన్ని ప్రభుత్వ శాఖ లలో ఖాళీ గా ఉన్న ఉద్యోగలను భర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం ని విజయవంతం చేయాలనీ ప్రగతిశీల యువజన సంఘ%శీ% పి వై ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ నిరుద్యోగుల కి పిలుపునిచ్చారు.స్థానిక ఆలేరు.టు మోటకొండూర్ పి వై ఎల్.ముఖ్య కార్యకర్తల తొ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పి వై ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రము లో నిరుద్యోగ సమస్య రోజు రోజు కు తీవ్రతరం అవుతున్నది, నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని,బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖ లో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయి.అని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ నోటిఫికేషన్ ఇవ్వడం లేదని, గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన లెక్కలో వేసుకోవడం దారుణం అని, ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ పచ్చి బుటకం అని, ప్రభుత్వం ఖాళీ ఉద్యోగం పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలనీ,ఈడబ్ల్యూఎస్. రిజర్వేషన్ వలన ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారని,ఇది బహుజన, దళిత,గిరిజన ప్రజలని మోసం చేయడమే అని,వెంటనే ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్, రిజర్వేషన్ ని రద్దు చేస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలి అని రాష్ట్రము లో విచ్చలవిడిగా గంజాయి,డ్రగ్స్ దొరకడం వలన యువత మత్తు కి బానిస గా మారుతున్నారన్ని, వెంటనే డ్రగ్స్ ను అరికట్టాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ,తేది న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కి నిరుద్యోగులు వేలాది గా తరలి రావాలని నిరుద్యోగులకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ కోశాధికారి షకిలం వెంకటేష్, నాయకులు ఆకుల కృష్ణ, ఆర్ ఉదయ్,అరుణ్ నరేష్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




# లగచర్ల, జహీరాబాద్‌లో వ్యతిరేకతతో సర్కారు వెనక్కి

## ఫార్మాసిటీలోనే ఫార్మా విలేజ్?ముచ్చర్లలో అన్నీ సిద్ధంగా ఉండటంతో అక్కడే ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

ఫార్మా విలేజ్‌ల ప్రతిపాదనపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఫార్మా అనగానే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో పునరాలోచనలో పడింది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ప్రాంతంలో సిద్ధం చేసిన ఫార్మాసిటీలోనే జనరల్ ఇంజినీరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, అనంతరం అక్కడే ఫార్మా విలేజ్‌ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు పారిశ్రామిక వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ పార్టీ ఆందోళన

**గార్ల డిసెంబర్ 15( తెలంగాణవీణ)**

గార్ల మండల కేంద్రంలోని రాంపురం పాకాల యేటి వద్ద సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఆదివారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మా ప్రాంత ప్రజల కష్టాలు మారలేదు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దశాబ్దికాలంగా ఉద్యమాలు నిర్వహిస్తానే ఉన్నాం. కానీ ఈ ప్రాంత ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. ఎన్నికల సమయంలో పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తున్నారు కానీ ఈనాటి వరకు కూడా హామీని.10 సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారు. ప్రభుత్వం మారింది సంవత్సరం కావస్తోందిఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు కానీ ఈనాటి వరకు కూడా కన్నెతి కూడా చూడలేదు.ఈ ప్రాంతం ఇంకా పాలకుల నిర్లక్ష్యంతో వెనబాటుకు గురవుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోలనకు దిగుతామని హెచ్చరించాం.. ఈ కార్యక్రంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న,రాగం రమేష్, పోతుల నరసింహారావు, గుండా సుదాకర్ రెడ్డి,దూపాటి జనార్దన్,బట్టు వీరన్న,సింగు రమేష్, దార్ల నాగేష్,మాగం లోకేష్,రేగల్ల మోహన్ రెడ్డి,పున్నం వెంకన్న,చౌకాల బిక్షం,నరేష్, తదిరులు పాల్గొన్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written